విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 1, ఫిబ్రవరి 2024

## చంద్రబాబుతోనే ప్రజల భవిష్యత్తుకు భరోసా

### ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**విశాలాంధ్ర-ఉరవకొండ:** చంద్రబాబు నాయుడితోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం ఉరవకొండ మండలం పెద్ద కౌకుంట్ల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రజలకు ఇవ్వనున్న భరోసా కార్యక్రమాలు గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాలుగున్నరేళ్ల వైసీపీ అసమర్ధ పాలన లో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని. అభివృద్ధి, సం క్షేమం కేవలం టీడీపీతోనే సాధ్యమని తెలిపారు. ప్రజావ్యతిరేక విధానా లను అవలంబిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించా లన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గోడౌన్‌లను వేగవంతంగా పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:** జిల్లాలో ఎం.పి.ఎఫ్.సి గోడౌన్‌లను వేగవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎం.పి.ఎఫ్.సి గోడౌన్‌ల నిర్మాణంలో పురో గతిపై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ జిల్లాలో ఎం.పి.ఎఫ్.సి (మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్) గోడౌన్ లకు సంబంధించి మొదటి దశలో 102 గోడౌన్‌లు మంజూరు కాగా, 24 గోడౌన్‌ల నిర్మాణం పూర్తయ్యాయన్నారు. నెల రోజులలోపు మరో 30 గోడౌన్‌ల నిర్మాణం పూర్తి చేయాలని, మొత్తం గోడౌన్‌లను మార్చి నెలాఖరులోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. ఇప్పటికే పూర్తయిన గోడౌన్లను వెంటనే వ్యవసాయ సహకార సంఘాలకు అప్పగించాలన్నారు. సమావేశంలో డీసీఓ ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ జేడీ ఉమా మహే శ్వరమ్మ, హార్టికల్చర్ డీడీ రఘునాథరెడ్డి, మార్కెటింగ్ ఏడీ చౌదరి, రాంప్రసాద్ పాల్గొన్నారు.

## అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు

### కలెక్టర్ ఎం.గౌతమి

**విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:** అర్హత ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న హౌస్ సైట్స్ కు సంబంధించి జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ గాయత్రి దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 535లో ఉన్న అన్ని నిబంధనలను పాటించి అర్హత ఉన్న జర్నలిస్టులకు హౌసింగ్ సైట్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలో అర్హత ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులకు ప్రభుత్వ ఉత్తర్వులలో పొందుపరిచిన అర్హతలు, నిబంధనల ప్రకారం దరఖాస్తులు పూర్తి చేసిన వారికి హౌస్ సైట్స్ కేటాయిస్తామన్నారు. 5 సంవత్సరాల అక్రిడేషన్ అనుభవం కల్గిన వారిని కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు గుర్తించి పంపిన ప్రాథమిక జాబితాను పరిశీలించిన అనంతరం తుది జాబితా మేరకు ఇంటి స్థలాలివ్వడం జరుగుతుందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్, విజయవాడ వారి కార్యాలయం నుంచి ప్రాథమిక వెరిఫికేషన్ జరిగి జిల్లాకు 335 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. జాబితాను ఆయా మండలాల తహసిల్దార్‌లకు పంపించి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బీసీవై పార్టీలో పలువురు చేరిక..

**విశాలాంధ్ర-తాడిపత్రి:** మంగళగిరిలోని బిసివై పార్టీ కార్యాలయంలో బుధవారం శింగనమల్ల నియోజకవర్గం పుట్లూరు మండలానికి చెందిన అరకటివేముల గ్రామ నివాసి మీసాల నారాయణ స్వామి, తన అనుచరులతో కలసి బీసీవై జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ సమక్షంలో బీసీవై పార్టీలో చేరినట్లు మీసాల నారా యణ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటగా బిసివై జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్‌కు పూలబొకే ఇచ్చి ధన్య వాదాలు తెలియజేశారు. అనంతరం బీసీవై పార్టీలో చేరిన వారికి బోడె రామ చంద్ర యాదవ్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మీసాల నారాయణస్వామి మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకొని ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందాల్సిన హక్కులు, సంక్షే మాలు వాటి అందే విధంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా నని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో లాయర్ ఓబులేసు, తక్కలపల్లి పుల్లారెడ్డి, చింతకుంట నాగార్జున, యల్ల నూరు సుబ్బారాయుడు బొందల దిన్నె లింగమయ్య, బుగ్గ కంబగిరి, దేవగుడి గంగాధర, బీసీవై రాష్ట్ర నాయకులు రమేష్, ఓబులేసు, దాఖ రాజుయాదవ్ పాల్గొన్నారు.

## పోలీస్ డైరీ ఆవిష్కరించిన ఎస్పీ

**విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:** ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీస్ డైరీ-2024 ను బుధవారం ఆవిష్కరించారు. పోలీసులకు సంబంధించి సమగ్ర సమాచారం కలిగి ఉన్న ఈ డైరీ రోజువారీ దైనందిన కార్యకలాపాలలో పోలీస్ సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందని, పోలీస్ డైరీ-2024 తయారీకి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియజేశారు. అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్‌రెడ్డి, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శివ ప్రసాద్, వెంకటరమణ, సరోజులు ఉన్నారు.

# ప్రజలే సీఎం జగన్ అజెండా..

ద్వాక్రా మహిళలతో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి

- జెండాలతో జత కట్టడమే చంద్రబాబు అజెండా
- ఐదేళ్లుగా బటన్ నొక్కి సంక్షేమం అందించారు
- ఒక్కసారి బటన్ నొక్కి వైసీపీని గెలిపించండి
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**విశాలాంధ్ర-రాప్తాడు:** ప్రజలే సీఎం జగన్ అజెండా...జెండాలతో జత కట్టడమే చంద్రబాబు అజెండా అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబునుద్దేశించి అన్నారు. అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి గ్రామంలో డ్వాక్రా మహిళలతో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ ఐదేళ్లుగా బటన్ నొక్కి నగదు జమ చేసి అందరి కళ్ళల్లో ఆనందం నింపాడని..వచ్చే ఎన్నికల్లో మరోసారి బటన్ నొక్కి వైసీపీని గెలిపించి జగన్ ను సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. మహిళలు సంతోషంగా ఉండాలని జగనన్న కష్టపడుతున్నాడని.. ఆయనకు ఋణపడి ఉండాలన్నారు. గత టీడీపీ హయాంలో చంద్రబాబు రాష్ట్రం మీద రూ.3 లక్షల కోట్లు అప్పులు చేసేసి వడ్డీలు కట్టకుండా వెళ్లిపోయాడన్నారు. పలు రకాల మాఫీలు చేస్తామని చెప్పి మోసం చేశాడన్నారు. చంద్రబాబు పేదల కడుపుకొట్టి పెద్దోళ్లకు ప్రభుత్వ ధనాన్ని కట్టబెట్టాడు. వైసీపీ ప్రభుత్వం కులమతాలు, పార్టీలకతీతంగా అర్హత ఉంటే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అనేక పథకాలు ఇచ్చిన జగన్ నే ప్రజలు ఓడిస్తే..పొరపాటున చంద్రబాబు అధికారంలోకి వస్తే డబ్బు పంచిన జగన్‌నే ఓడించారంటే ఈ జనాలకు ఎంత చేసినా ఉపయోగం లేదని దోపిడీకి తెర తీస్తాడన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో గత పాలన మన పాలనకు తేడా గమనించాలన్నారు. అనంతరం పొదుపు సంఘాల సభ్యులకు మెగా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం రాచానపల్లిలో ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్, జగన్న పాల వెల్లువ కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పుల్లయ్య, జెడ్పీటీసీ జూటూరు చంద్ర, ఎంపీపీ గుజ్జల వరలక్ష్మీ, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, సర్పంచ్ అంజియాదవ్, మండల కన్వీనర్లు రాధమ్మ, గోవిందరెడ్డి, నాయకులు ధనుంజయ యాదవ్, బండి పవన్ కుమార్, తాటిచెర్ల నాగేశ్వరరెడ్డి, గోపాల్ రెడ్డి, ఈశ్వరయ్య, మల్లెల పుష్పావతి లింగమయ్య, సుబ్బిరెడ్డి, ఎంపీటీసీ గౌస్ ఏపిఎం శివకుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ మహేశ్వర్ రెడ్డి హి దయతుల్లా, డ్వా క్రా మహిళలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ప్రజలతో ఆడుకుంటోంది..

**విశాలాంధ్ర-పామిడి :** మండలంలోని తండా పి.కొండాపురం గ్రామంలో టీడీపీ అనంతపురం పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హిమబిందు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవశ్యకతను, సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు అందే ప్రయోజనాలను తెలియజేశారు. ప్రజల భవిష్యత్తుకు దారి చూపిం చాల్సిన ప్రభుత్వం. ప్రజల జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయన్నారు. కార్యక్రమంలో సుధాకర్ బాబు, జనసేనకుడు శేషు, లక్ష్మయ్య,మునీంద్ర,గోవర్ధన, భాస్కర్, లక్ష్మయ్య, అల్లిపిరా, దేవరపల్లి మాజీ సర్పంచ్ ప్రతాప్, తిరుపాలు, చాగంటి గోవిందరాజులు, రామయ్య, నారాయణ, కదిరప్ప, మనోహర్, ఉమా నాయక్, రాధా, జానకి, అరుణ, మాధవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన..

**విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:** ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు బుధవారం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు ర్యాగింగ్ నిరోధం, మాదక ద్రవ్యాల పర్యవసనాలు, బాల్య వివాహాల చట్టం, దిశ యాప్, సైబర్ నేరాలు, డయల్- 100, రోడ్డు ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే వీటి పట్ల అవగాహన కల్గిఉంటే ముున్ముందు జీవితంలో ఎంతో దోహదం చేస్తాయని ఆయా పోలీసు అధికారులు సూచించారు.

## వైసీపీలో చేరిన వారికి సీపీఐతో ఎలాంటి సంబంధం లేదు

### సీపీఐ తాడిపత్రి నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య

**విశాలాంధ్ర-యాడికి:** మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో ఉన్న సీపీఐ కార్యాల యంలో తాడపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య అధ్యక్షతన బుధవారం విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ గతంలో సిపిఐ పార్టీలో నబి రసూల్ పనిచేసేవాడు. అనివార్య కారణాలవల్ల రెండు సంవత్సరాల నుండి పార్టీకి దూరంగా ఉన్నాడు. ఈనెల 30వ తేదీ మంగళవారం నబి రసూల్ కొందరితో కలిసి వైసీపీలో చేరారు. కానీ నబి రసూల్ కు సీపీఐకి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ నిత్యం నిరుపేద బడుగు బలహీన వర్గాల, కార్మికులు కూలీల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ అన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సీపీఐ సీనియర్ నాయకులు గరిడీ శివన్న, వడుగూరు వ్య.కా.సం నాయకులు బాలానాయుడు, తాడిపత్రి సీపీఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య, సీపీఐ సీనియర్ నాయకులు బాలన్న పాల్గొన్నారు.

## వాహనం దూసుకెళ్లి.. ఇద్దరు గొర్రెల కాపరులు మృతి

### - 18 గొర్రెలు మృత్యువాత

**విశాలాంధ్ర-డి.హీరేహాల్:** బుధవారం వేకువ జామున ఐచర్ వాహనం గొర్రెల మందపై దూసుకెళ్లిన ఘటనలో మందలోని 18 గొర్రెలు, ఇద్దరు కాపరులు మరణించారు. ఎస్.ఐ. రంగడుయాదవ్ తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని జాతీయ రహదారి జాజం కల్లు టోల్గేట్ వద్ద రోడ్డు ప్రమాదం సంభవించింది. సరిహద్దులోని కర్ణాటక ప్రాంతం నక్కలపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములైన గొర్రెల కాపరులు రుద్రేశ్(30) గోపాల్(25) మేత కోసం మంగళ వారం గొర్రెలను మండలంలోని నాగలాపురం గ్రామానికి తీసుకెళు న్నారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారి పట్టణం నుండి సిమెంటు లోడుతో కేరళ రాష్ట్రంలోని త్రిశూలకు వెళ్తున్న ఐచర్ లారీ అతివేగంగా రావడంతో అదుపుతప్పి గొర్రెల మందపై దూసుకెళ్లింది.. అనంతరం వాటిని పక్కకు తీసుకెళుతున్న ఇద్దరు కాపరులను ఢీకొట్టింది. ఈఘటనలో కాపరి రుద్రేశ్ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాలు పాలైన గోపాల్(25)ను చికిత్స కోసం బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బళ్లారి రాయదుర్గం ప్రభుత్వాసుపత్రిలో శవ పంచనామా చేయించి మతదేహాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## టీడీపీ కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండాలి : పరిటా సునీత

**విశాలాంధ్ర-రాప్తాడు:** మాజీ మంత్రి పరిటాల సునీత బుధవారం నుంచి నియోజకవర్గంలో పలుచోట్ల వివిధ కార్యక్రమాలను చేపట్టేందుకు శ్రీకరం చుట్టారు. మొదటి రోజు నగరంలోని మాజీ మంత్రి నివాసంలో నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ పటిష్టత గెలుపు కోసం ప్రతి కార్యకర్త నిత్యం ప్రజల్లో ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నేడు రాచానపల్లి, బిఎస్ఆర్ కాలనీ, ఎస్సీ కాలనీ, దోబీ కాలనీ, పరిటాల రవీంధ్ర కాలనీలలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం ఉంటుందన్నారు. 2వ తేది ఆర్.ఎన్.ఆర్‌కాలనీ, రామకృష్ణపురం, సిండికేట్ నగర్‌లోని కొన్ని కాలనీలు, 5, 6 తేదీల్లో సిండికేట్ నగర్‌లో వరుసగా భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. 3వ తేది ఉదయం ఆత్మకూరు మండలం, మధ్యాహ్నం రాప్తాడు మండల కేంద్రాల్లో, 4వతేది ఉదయం చెన్నేకొత్తపల్లి, మధ్యాహ్నం అనంతపురం రూరల్ పరిధిలో జయహెా బీసీ సభలు నిర్వహించా లని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎన్నికలకు ఇక ఎంతో సమయం లేదని.. టీడీపీ శ్రేణులు కలిసికట్టుగా దూకుడుగా వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రోజు, ప్రతి గంట చాలా ముఖ్యమైనదని.. ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో చంద్రబాబుని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, అలాగే రాప్తాడులో టీడీపీ జెండా ఎగరాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

## విధుల్లో చేసిన సేవలే శాశ్వతం

**విశాలాంధ్ర-రాప్తాడు:** విధుల్లో చేసిన సేవలే శాశ్వతం, పనితీరుకు కొలమానమని పలువురు వక్తలు కొనియాడారు. రాప్తాడు ఎంపీడీఓగా నాలుగేళ్లు పనిచేసిన జె.సాల్మన్ వైయస్ఆర్ జిల్లాకు బదిలీ సందర్భంగా బుధవారం సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, వైసిపి నాయకులు సన్మాన సభను ఏర్పాటు చేశారు. వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా ఉంటూ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఎంపీడీఓ సాల్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సహకారం, వైసీపీ నాయకుల ప్రోత్సాహంతోనే తాను నాలుగేళ్ల పాటు పనిచేయడం ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. అనంతరం సన్మానించారు. మండల ఎన్నికల ఇంచార్జి చిట్రెడ్డి సత్తిరెడ్డి, బీసీ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్లు మరూరు ఆది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం

**విశాలాంధ్ర-పామిడి:** పట్టణంలోని ఎంఎచ్ లక్ష్మీనారాయణ రెడ్డి గృహంలో బుధవారం టీడీపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైసీపీ పాలనలోని అరాచకాలు, అక్రమాలు, అవినీతి, దౌర్జన్యాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు పట్టణంలో ప్రత్యేక చొరవ తీసుకుని, ఎప్పటికప్పుడూ వైసీపీ అరాచక పాలనపై ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డే శివ, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీర, మాజీ కౌన్సిలర్లు తేల్ భాష, తెదేపా నాయకులు మండ్ల శ్రీనివాసులు, అప్పన్న గారి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలు ...

**విశాలాంధ్ర-పామిడి :** మండల పరిధిలోని పలు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్, గ్రామ సచివాలయం, ఆర్.బి.కె,విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల ప్రారంభోత్సవం చేశారు కార్యక్రమంలో గుంతకల్లు శాసన సభ సభ్యులు వై.వెంకట రామిరెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఏ డిసిసి చైర్మన్ లిఖిత, కలసి పాల్గొన్నారు, ఒక గ్రామంలో జగనన్న శాశ్వత భూ హక్కు భూ పరిరక్షణ పథకంలో భాగంగా లబ్ధిదారులకు భూ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమగ్ర సంక్షేమమే ధేయంగా, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డిపాలన సాగిస్తు న్నారని, ప్రజలు వాస్తవాన్ని గ్రహించి రాబోవురోజుల్లో మరొక్కసారి వై.యస్.ఆర్.సి.పికి అండగా నిలిచి, జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, సర్పంచుల పోరం అధ్యలు నాగేశ్వర్ రెడ్డి,పాళ్యం గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీటీసీ లీలాబ్బాయి, పాళ్యంతాండ సర్పంచ్ వెంకటేష్ నాయక్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి,కత్రిమల సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి,నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, సర్పంచ్ నారాయణ స్వామి, నరసింహ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మూలి నాగేష్ రెడ్డి, మీసాలు రామచంద్ర, రామ్నాథ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, తుల్లా భాయ్, సత్తి, సూరి, రాజు, సంఘ మార్కెట్ గోపాల్, గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ శాఖ కమిటీ ఏర్పాటు

**విశాలాంధ్ర-కూడేరు:** మండల కేంద్రంలోని అనంత వెంకటరెడ్డి కాలనీలో బుధవారం సిపిఐ శాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మండల కార్యదర్శి నారాయణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ నూతన శాఖ కమిటీని ఏర్పాటు చేశారు. శాఖ కార్యదర్శిగా ధనరాజ్, సహాయ కార్యదర్శిగా సంజీవపురం వెంకటేష్, లక్ష్మీదేవితో పాటు తొమ్మిది మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు ఓబుళపతి, లక్ష్మీ, భూలక్ష్మి, శంకరమ్మ, దేవి, ఎం.లక్ష్మి, నాగప్ప, వడ్డే వెంకటేశ్వర, లక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు రమణ, మల రాయుడు పాల్గొన్నారు.

## పోలీస్ చట్టాలపై అవగాహన ..

**విశాలాంధ్ర-యాడికి:** పోలీసు చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని యాడికి సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు. బుధవారం యాడికిలోని స్టార్ పారడైజ్ హైస్కూల్‌లో చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. దిశ చట్టం, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థుల కు వివరించారు. డయల్ 100పై విద్యార్థులతో అవగాహన కల్పించారు. సదస్సులో పోలీస్ సిబ్బంది పవన్ కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి..

## - కలెక్టర్ అరుణ్ బాబు

**విశాలాంధ్ర-ధర్మవరం:** రానున్న ఎన్నికల విజయవంతం కావడానికి తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని అధికారులకు కలెక్టర్ అరుణ్‌బాబు తెలియజేశారు. బుధవారం ఆకస్మికంగా వారు పలు కార్యాలయాలను తనిఖీ చేశారు. తొలుత పట్టణంలోని మార్కెట్ యార్డు గోడౌన్లోని ఈవీఎం యంత్రాలను పరిశీలించారు. గోడౌన్లో భద్రపరిచినవి అన్నీ కరెక్ట్‌గా ఉన్నాయా? లేదా? అని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని వారు పరిశీలించారు. నియోజక వర్గానికి ఎన్నికల సమయంలో ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఈ క్రీడా మైదానం సరిపోతుందా? లేదా? అన్న వాటిని నేరుగా పరిశీలించి, అధికారుల ద్వారా వివరా లను అడిగి తెలుసుకున్నారు. తదుపరి కాయ గూరల మార్కెట్ వద్ద గల సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కూడా వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ద్వారా పట్టాల పొందిన లబ్ధిదారులకు సచివాలయ వ్యవస్థ ద్వారా సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ చేసుకొనే పద్ధతులపై పరిశీలించారు. కొందరు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వ ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసే పనిని వేగవంతంగా పూర్తి చేయాలని సబ్ రిజిస్టార్ అధికారి రమణారావుకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో రమేష్‌రెడ్డి, ఇన్చార్జ్ ఎమ్మార్వో ఈశ్వ రయ్య, మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్, అసిస్టెంట్ కమిష నర్ మధుసూదన్ రెడ్డి, డీఈవో మీనాక్షిదేవి, మునిసిపల్ తాసిల్దార్ పాల్గొన్నారు.

# ముస్లిం, మైనారిటీలకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుంది

## -ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**విశాలాంధ్ర-ధర్మవరం:** రాబోయే కాలంలో ముస్లిం మైనారిటీలకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహం ఇంటి పక్కన గల పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనారిటీలతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను ముస్లింల కోసం వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని చేసిందని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలను కులాలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలను అభివృద్ధి బాటలో తాను నడిపినందుకు నాకెంతో తృప్తి ఉందని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఈద్గాకు 20 ఎకరాలు ఇవ్వడం జరిగిందని, తాను షాదీ మహాల్ ఇవ్వడం జరిగిందని, రోడ్డును కూడా వేయడం జరిగిందన్నారు. లోనికోటలో ఉర్దూ స్కూలును ఉన్నత పాఠశాలగా ప్రమోట్ చేయడం జరిగిందని తెలి పారు. ఇమామ్, మౌజోన్లకు గతంలో 5000 ఇచ్చామని, నాడు రూ.10 వేలు ఇస్తున్నామని తెలిపారు. ముస్లింల అభివృద్ధే నా ప్రథమ కర్తవ్యం అన్నారు. ముస్లిం సమస్య లను పరిష్కరించడంలో తాను నిరంతరం కృషి చేస్తూ, అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమం లో పట్టణంలోని 40 మసీదు ముతవల్లీలు, కమిటీ సభ్యులు, ఇమామ్, మౌజన్లు, కౌన్సిలర్లు సరితాల భాష, జిలాన్, ఎస్పీ బాషా, కోఆప్షన్ నెంబర్ కరీం, మైనారిటీ నాయకులు చాంద్బాషా, సుభాన్ బాషా, ఏక్‌బాల్, సాదిక్, అమీర్ భాష, ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.

# రేపు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

## - విజయవంతం చేయండి - వైసీపీ నాయకులు

**విశాలాంధ్ర-అగళి :** మండలంలో 2వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మాజీ మంత్రి నరసేగౌడ్, మడకశిర తాలూకా ఇంచార్జి ఈరలక్కప్ప, వైసీపీ సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డిలు మంగళవారం వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆర్కే కళ్యాణ మండపంలో వైసీపీ నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి పర్యటనకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు.

**విశాలాంధ్ర-రొళ్ల:** మండలంలో 2వ తేదీన ఉదయం 12 గంటలకు జరగనున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మాజీ మంత్రి నరసేగౌడ్, మడకశిర తాలూకా ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, వైసీపీ సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్సీపీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. లక్ష్మీ ప్యాలెస్ లోని నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. మండలంలోని వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్‌కమిటీ సభ్యులు, జేసీఎస్ కన్వీనర్లు, మండల కన్వీనర్లు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

# పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలో ఓ మహిళ ఆరోగ్య సమస్యలతో సతమతుండగా ఒక కాలును వైద్యులు తొలగించారు. దీంతో ఆ మహిళ జీవనం ప్రశ్నార్థకంగా మారడంతో, స్థానికులు తారక్ చేయూత ట్రస్ట్‌కు సమాచారాన్ని అందించారు. ఈ మేరకు ట్రస్ట్ అధ్యక్షుడు రామాంజనేయులు అక్కడికి చేరుకొని నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. బాధితురాలు తనకు సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్‌విఐ కార్యాలయ ఏర్పాటుకు ఎమ్మెల్యే స్థల పరిశీలన ..

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయానికి సంబంధించిన స్థలాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, డిటిఓ సత్యసాయిరెడ్డి, ఎంబీఐ వరప్రసాద్ రావ్ మార్కెట్ యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం పట్టణంలో ఎంవిఐ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారా ఇటీవలే ప్రభుత్వం జీవో విడుదల చేసిందని తెలిపారు. త్వరలో మార్కెట్ యార్డులో కార్యాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. వాహనాల యజమానులు హర్షం వ్యక్తం చేశారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

**విశాలాంధ్ర-ధర్మవరం:** కుష్టు వ్యాధిపై సిహెచ్ఓ కళావతి వారి సిబ్బంది దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతలపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. లెప్రసీ ఎలా వస్తుంది? వ్యాధి లక్షణాలు? వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. స్పర్శ కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టి వ్యాధి నిర్మూలన పక్షోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కాళ్లల్లో బలహీనత, చేతివేళ్లలో బలహీనత, కళ్ళు మూసుకుపోవడంలో ఇబ్బంది, శరీరంపై స్పర్శలేని మచ్చలు, ఎరుపు రంగుతో కూడి ఊపినట్లుగా ఉన్న మచ్చలు, లావుగా, నొప్పిగా లేక జూమ్ కలిగిన నరములు, లేప్రా రియాక్షన్ అనునవి వ్యాధి లక్షణాలు అని తెలిపారు. పై లక్షణాలు ఏమైనా ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని పరీక్షతో పాటు చికిత్స అన్ని ఆసుపత్రులలో ఉచితంగా పొందవచ్చన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాజ శేఖర్ రెడ్డి, ఎమ్మెల్ హెచ్ పి జ్యోతి, జయ, దుర్గ, ఏఎన్ఎం లక్ష్మీదేవి, ఆశా కార్యకర్తలు రజియా, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైలో జరగన్ను ర్యాలీని జయప్రదం చేయండి..

## - ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దామోదర్

**విశాలాంధ్ర-ధర్మవరం:** యునైటెడ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఒకటవ తేదీన చెన్నైలో తలపెట్టిన ర్యాలీని జయప్రదం చేయాలని ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దామోదర్ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవ్ ఎడ్యుకేషన్ రిజెక్ట్ ఇండియా రిజెక్ట్ బిజెపి అనే నినాదంతో చెన్నై నగరంలో జరగబోతున్న ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ర్యాలీకి సంబంధించిన వాల్పోస్టర్లను విడుదల చేశారు. పేద విద్యార్థులకు విద్యను అందరి ద్రాక్షలా మిగిల్చడానికి ఎన్ఈపిని విద్యా కాషాయీకరణ చేస్తున్న బీజేపీని రిజెక్ట్ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ఈపి వలన పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందరిని ద్రాక్షలా ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం వల్ల పేద విద్యార్థులకు చదువు కుంటు పడేదే తప్ప ఏమీ ప్రయోజనం లేదని తెలిపారు. విద్యార్థులు, యువకులు అందరూ మహా ర్యాలీలో పాల్గొని విద్యార్థులకు హాని తలపెడుతున్న ఎన్ఈపిని తరిమివేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్‌బీ పట్టణ నాయకులు పురుషోత్తం, యాసీన్, మురళి, విజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, శ్రీనివాసులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 4వ తేదీ ఎస్‌పిసిఎస్ స్కూల్లో.. 1998-99 బ్యాచ్ విద్యార్థుల కలయిక

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని కొత్తపేటలో గల ఎస్‌పిసిఎస్ స్కూల్లో..1998-99 బ్యాచ్ విద్యార్థులు ఈనెల 4వ తేదీ ఆదివారం బిఎస్సార్ హైస్కూల్లో అపూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అపూర్వ విద్యార్థులు రమణ, ఎంబా ఆది, పోతలయ్య, బ్రహ్మాచారి, సిరాజ్, ధనుంజయ, కొండన్న పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి పాస్ అయిన తర్వాత ఏదో ఒక సందర్భంలో కలిసిన వాళ్ళు కొంతమంది ఉంటే, మరి కొందరు విద్య, ఉపాధి, వివాహం, ఇతర కారణాలతో ఎక్కడికెక్కడో వెళ్లి స్థిరపడ్డారన్నారు. పాతికేళ్ల క్రితం పాఠశాలలో గడిపిన ఆనందకరమైన మధుర క్షణాలను గుర్తు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు కుటుంబ సమేతంగా తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. 9100516474కు గానీ, 98 85502062 గానీ సంప్రదించాలని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

# గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం

## - ఎమ్మెల్సీ వాల్మీకి మంగమ్మ

**విశాలాంధ్ర-గోరంట్ల:** మండల పరిధిలోని కోటకమ్మవారిపల్లి గ్రామంలో నూతనం గా నిర్మించిన డాక్టర్. వైయస్.ఆర్ ఆరోగ్య కేంద్రమును ప్రారంభించిన ఎమ్మెల్సీ వాల్మీకి మంగమ్మ,సర్పంచ్ ఛాపట్ల మని వెంకట శివారెడ్డి,రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, కే.వి.ఉషాశ్రీచరణ్ భర్త చరణ్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి వైద్యాధికారిని ప్రత్యేక పూజలు నడుమ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులుతో పాటు పాల్గొన్న ఉషశ్రీ చరణ్ రెడ్డి మాట్లాడుతూ... గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం మన ప్రియతమ నేత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని, రాష్ట్రం వారి పాలనలోనే హెల్త్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ కేంద్రంలోనూ విలేజ్ హెల్త్ క్లినిక్లు నిర్మించి ప్రజలకు వైద్య సేవలు మరింత దగ్గర చేస్తున్నారని గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు, కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీల ముసలి రెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటీసీ పాలే జయరామ్ నాయక్, వైస్ ఎంపీపీ నాగభూషణ్‌రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, వీర నారాయణ రెడ్డి, అరుణ్‌రెడ్డి, రాజు, శ్యాంసుందర్, కిష్ట, నారాయణరెడ్డి, కిరణ్‌రెడ్డి, అరుణ్ రెడ్డి, లవన్‌కుమార్ రెడ్డి, ఉత్తంకుమార్‌రెడ్డి, వెంకటేష్‌రెడ్డి, నరసిం హప్పతో పాటు సర్పంచ్ చాపట్ల మనీ శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ సిరగం శ్రీనివాస్‌రెడ్డి, వార్డ్ మెంబర్ జగన్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డికి కౌంట్ డౌన్ స్టార్ట్

## - మిగిలింది 72 రోజులు మాత్రమే : సవితమ్మ

**విశాలాంధ్ర-పెనుకొండ:** జగన్ రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైంది... ఇక మిగిలింది 72 రోజులు మాత్రమేనని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ అన్నారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ దురాగతాలకు ప్రజాకోర్టులో శిక్షపడే సమయం ఆసన్నమైంది.. జగన్‌రెడ్డి 4.9 ఏళ్లుగా ప్రజల్లోకి అడుగు పెట్టలేదు... ఎన్నికలు వస్తున్నందున జగన్‌రెడ్డి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యాడని పేర్కొన్నారు.. అవినీతి సొమ్ముతో ఎక్కడికక్కడ బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నాడన్నారు ఐదేళ్లలో ప్రతిపక్షాలు బ్యానర్ కట్టాలనుకున్నా, హోర్డింగ్ పెట్టాలనుకున్నా వైసీపీ ప్రభుత్వం అడ్డుకుంది... ఒకవైపు ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు చెబుతుంటే, జగన్‌రెడ్డి అహంకారానికి, వైఎస్సార్సీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు అంతా సిద్ధమయ్యారని తెలిపారు. కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టీడీపీ-జనసేనలు గెలుస్తాయన్నారు. ఐదేళ్లలో జగన్‌రెడ్డి కనీసం ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు. ప్రజలకు రూ.10 ఇచ్చి వారి నుంచి రూ.100 దోచుకుంటున్నాడని ఆరోపించారు. ఒకప్పుడు రూ.200 ఉన్న విద్యుత్ బిల్లులు ఇప్పుడు 5 రెట్లు పెరిగి రూ.1000కి చేరాయి. మద్యం, నిత్యావసర వస్తువుల ధరలు, ఆర్టీసీ బస్సుల ఛార్జీలను పెంచుతూ ప్రజలను దోచుకుంటోందని చెప్పారు.

# మున్సిపల్ కమిషనర్‌గా అంజయ్య

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్‌గా ఎం.అంజయ్య నియమితుల య్యారు. బుధవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఆయన ఒంగోలు అభివృద్ధి సంస్థలో పనిచేస్తూ ఇచ్చటకు బదిలీ అయ్యా రు. ఇక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న రాం భూపా ల్‌రెడ్డి ఇంచార్జిగా వ్యవహరించేవారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బదిలీల్లో భాగంగా అంజయ్య ఇక్కడకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానని, ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. మున్సిపల్ కమిషనరును చైర్మన్ తుంగ ఓబులపత్తి,కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.

# రైళ్ల రాకపోకలు ప్రారంభం

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** ప్రశాంతి నిలయం రైల్వేస్టేషన్ మీదుగా రైళ్ల రాకపోకలు బుధవారం నుండి యథావిధిగా ప్రారంభమయ్యాయి. రైల్వే స్వరంగా మార్గంలో పైన మరమ్మత్తులు పనులు డిసెంబర్ 8వ తేదీ నుండి ప్రారంభించినందున ఈ రైలు రాకపోకలు రద్దయ్యాయి. ఈ పనులను రైల్వే కాంట్రాక్టర్లు సకాలంలో పూర్తి చేయడంతో రైల్వే ఇంజనీర్లు ఆదేశాల మేరకు ఈ రాకపోకలు పునర్ ప్రారంభించారు. దీంతో జిల్లా కేంద్రానికి వచ్చే ప్రయాణికులు ఎంతో ఉపయోగకరంగా ఉందని పలువురు తెలిపారు.

# మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలి

## జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం

## ఎమ్మెల్సీ మంగమ్మ, మంత్రి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి

**విశాలాంధ్ర-గోరంట్ల:** ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ మంగమ్మ, మంత్రి ఉష శ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి పేర్కొన్నారు, ఈ సందర్భంగా మందలపల్లి పంచాయతీలోని మేరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఉషాశ్రీ చరణ్ రెడ్డికి హారతులు పట్టి పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు, అనంతరం కమ్మవారి పల్లి పంచాయతీ లోగల కమ్మవారిపల్లి చందూరు వాండ్లపల్లి ఎర్రయ్య గారి పల్లి ఎముకలగుట్లపల్లి గ్రామాలలో తిరుగుతూ ఇంటింటికి గడపగడపకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను ఒకసారి గుర్తుపెట్టుకుని ఆశీర్వదించాలని కోరారు, అలాగే మీ ఇంటి ఆడబిడ్డ ఉషశ్రీ చరణ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు, అలాగే అమ్మవారి పల్లి గ్రామంలో 21.80 లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం ను ఎమ్మెల్సీ మంగమ్మ సర్పంచ్ చాపట్ల మనీ వెంకటశివారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీల ముసలి రెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి,వీరనారాయణ రెడ్డి ,అరుణ్ రెడ్డి, రాజు, శ్యాంసుందర్, కిష్ట, నారాయణరెడ్డి, కిరణ్ రెడ్డి, అరుణ్ రెడ్డి, లవన్ కుమార్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, నరసింహప్పతో పాటు సర్పంచ్ చాపట్ల మనీ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ సిరగం శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ జగన్నాథ్ రెడ్డి, కొత్త

వల్ల వెంకట రంగారెడ్డి, రామిరెడ్డి, నరేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మునిమడుగు రాజా, సచివాలయ కన్వీనర్లు ఎస్ రాజశేఖర్ రెడ్డి, ఏ రమేష్, గ్యాస్ గంగాధర్, చుండూరు వండ్లపల్లి శివ, సోము, తిరుపతయ్య, మాబు పాల్గొన్నారు.

# కస్తూరిబాయ్ స్కూల్ కాలనీ సమస్యలను పరిష్కరించండి..

## - సీపీఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంచాయతీ అధికారికి వినతిపత్రం

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** ముదిగుబ్బ మేజర్ పంచాయతీలోని స్థానిక కస్తూరిబాయ్ స్కూల్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ కాలనీవాసులు, బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ముదిగుబ్బ పంచాయతీ అధికారి మంజులకు ఎంపీడీవో ఆఫీస్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆ కాలనీ ప్రజలు పంచాయతీ అధికారి మంజుల మరియు అక్కడే ఉన్న ఎంపీడీవో కవిరాజు లతో మాట్లాడుతూ, ముదిగుబ్బ గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో గత ఐదేళ్ల కిందట ,నూతనంగా ఏర్పడి రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న కస్తూరిబాయ్ స్కూల్ కాలనీలో పలు సమస్యలు తీవ్ర వేశాయని తెలిపారు, ముఖ్యంగా ఆ కాలనీలో చివరి ప్రాంతాల్లో నివాసం ఉంటున్న తమ ఇళ్లకు డోర్ నెంబర్లు వేయకపోవడమే గాక కనీస అవసరాలైన తాగునీరు, కరెంటు, రహదారుల ఏర్పాటు తదితర సమస్యలు కూడా పరిష్కరించలేదని తెలిపారు, తమ కాలనీలో తాము ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించాలని ఇప్పటికే అధికారులకు,ప్రజాప్రతినిధులకు తెలియ జేసిన ప్రయోజనం లేకుండా పోతుందని వాపోయారు. కనుక ఇప్పటికైనా తక్షణమే కస్తూరిబాయ్ స్కూల్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో మేము త్వరలోనే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని, ఈ సందర్భంగా కాలనీవాసులు అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో

కాలనీవాసులతో పాటు సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్య, స్థానిక నాయకులు ఆదినారాయణ, లింగప్ప, మంగళ శీన, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ క్రీడాకారులకు ఎమ్మెల్యే అభినందనలు..

**విశాలాంధ్ర-ధర్మవరం:** ఇటీవల ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు కబాడీ పోటీల్లో ప్రతిభను ఘనపరిచి విజయం సాధించడం జరిగిందని పాఠశాల హెచ్ఎం మేరీ వర కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఆటల పోటీలలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మా విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలపడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా కప్పు, గోల్డ్ మెడల్స్,, యోగ్యత పత్రాలను అందుకున్నారని తెలిపారు. ఈ ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో ప్రతిభ ఘనపరిచిన పాఠశాలలోని విద్యార్థినీలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం రూ.35,000లను నగదు బహుమతిగా వారు ప్రకటించారు. అనంతరం హెచ్ఎం మేరీ వర కుమారితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ చైర్మన్ సభ్యులు తల్లిదండ్రులు ప్రతిభ ఘనపరిచిన విద్యార్థినీలకు కృతజ్ఞత అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణములోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం గత కొన్ని రోజులుగా మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా చివరి రోజు ఆ గ్రామంలో నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ చివరి కార్యక్రమానికి పంచాయతీ పిట్టనరసమ్మ, పిట్ట నరసింహులు అధ్యక్షతన జరిగిందని, క్రమశిక్షణకు మారుపేరు సేవారంగంలో ఎన్ఎస్ఎస్ ఎప్పుడూ కూడా ముందు ఉంటుందని తెలిపారు. కాలేజీ నుండి ఫ్రీ పబ్లిక్ డే, రెడ్ క్రాస్, నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ శిక్షణలో మన విద్యార్థులు ప్రతిభ ఎనలేనిదని తెలిపారు. మీకు ప్రతిభ ఉంటే కాలేజీ మీ వెంటే ఉంటుందని వారు తెలిపారు. సర్పంచ్ పిట్ట నరసమ్మ, గ్రామ కార్యదర్శి గణేష్ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు రుణపడి ఉంటామని తెలిపారు. సమాజంలో సేవ చేసే గుణం అలవర్చుకోవాలని ప్రస్తుతం యువత మంచి మార్గంలో వెళ్లాలని తెలియ జేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు షమీవుల్ల, ఆనందు పాల్గొన్నారు.

# జేసీని కలిసిన జడ్పీ సీఈవో..

జేసీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న జెడ్పీ సీఈఓ వైఖామ్ నిదియా దేవి

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌ను ఉమ్మడి జిల్లా పరిషత్ సీఈవో శ్రీమతి వైఖామ్ నిదియా దేవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. బుధవారం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఆమె కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు, లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం సీఈఓ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలబెట్టడానికి తన వంతు కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్కు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం అధికారులను అందరితో కలిసి సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. అందుకు తనకు అధికార యంత్రాంగం సహకరించాలని కోరారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 1, ఫిబ్రవరి 2024

# మాతృ, శిశు మరణాలు జరగరాదు.....

## - కలెక్టర్ ఎం.గౌతమి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి..హాజరైన అధికారులు

**విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:** జిల్లాలో మాతృ, శిశు మరణాలు జరగకుండా నియంత్రించేందుకు అవసరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో జరిగిన మాతృ, శిశు మరణాలపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది జులై నుంచి సెప్టెంబర్ నెలవరకు జిల్లాలో 3 మాతృ మరణాలు, 3 శిశు మరణాలు సంభవించాయన్నారు. మరణాలకు సంబంధించి ఎక్కడ తప్పు జరిగింది అనే ప్రతి అంశాన్ని పరిశీలించాలని, ఏ స్థాయిలో అయినా నిర్లక్ష్యం ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాతృ, శిశు మరణాలకు సంభవించకుండా చూడాలని, జీవితాలు కాపాడేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మరణాలపై ఎవరి పాత్ర ఎంత ఉంది, నిర్లక్ష్యం ఎక్కడ జరిగింది అనేది మెడికల్ అధికారులు, ఏఎన్ఎం లతో జరిగే ప్రతి సమావేశాల్లోనూ తెలియజేయాలన్నారు. మరణాలు జరగకుండా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, మెడికల్ అధికారులు సమన్వయం చేసుకుని పని చేయా లన్నారు. సిహెచ్సి, పిహెచ్సిలలో సమావేశం నిర్వహించినప్పుడు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు అవగాహన కల్పించాలన్నారు. మరణాలపై ప్రతి ఒక్క కేసును పూర్తిగా విచారణ చేశారు. మరణాలపై పరిశీలన చేసి నివేదిక అందించాలన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఐఓ యుగంధర్, ఎఫ్.పి.సి నోడల్ ఆఫీసర్ డా.సుజాత, జిల్లా లెప్రసి అండ్ టీబీ ఆఫీసర్ డా.అనుపమ, ఆర్.బి.ఎస్.కె నోడల్ ఆఫీసర్ డా.నారాయణ స్వామి, అనస్తీసియా డిపార్ట్మెంట్ హెచ్ఓడి డా.ఎ. నవీన్ కుమార్, గైనిక్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి డా.శంషాద్ బేగం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.శంకర్ నారాయణ, బత్తలపల్లి ఆర్డిటి గైనిక్ డిపార్ట్మెంట్ హెడ్ డా.షాను, కిమ్స్ సవేరా ఓబిజీ కన్సల్టెంట్ గీతా రాణి, మెడికల్ అధికారులు, ఏఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఏ నెగటివ్ రక్తదానం

**విశాలాంధ్ర-యాడికి:** బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జెసి లక్ష్మీ రక్తహీనతతో బాధపడుతుండగా ఏ నెగటివ్ రక్తం రెండు బాటిల్లు అవసరమని వైద్యులు ఆమె భర్త మణికుమార్ కి తెలపడంతో ఏ నెగటివ్ రక్తం అత్యంత అరుదైన గ్రూప్ కావడం తో, యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారిని సంప్రదించారు. ఫౌండేషన్ వారు యాడికి నివాసి అయిన గురజాల తేజ్ కుమార్ రెడ్డికి మరియు తాడిపత్రి నివాసి అంజికి విషయం తెలియజేయ డంతో వెంటనే వారు బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్‌కు వెళ్లి ఏ నెగటివ్ రక్తాన్ని దానం చేశారని ఫౌండేషన్ వారు తెలిపారు. అత్యంత అరుదైన ఏ నెగటివ్ రక్తాన్ని దానం చేసిన ఇద్దరు రక్తదాతలకు యాడికి మేఐ హెల్ప్ ఫౌండేషన్‌వారు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

## డీపీఆర్ఓకు సన్మానం ..

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** గణతంత్ర దినోత్సవ వేడుకలలో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న జిల్లా పౌర సంబంధాల అధికారి వేలాయుధంను చిన్న పత్రికల మీడియా ప్రతినిధులు, కళాకారులు సన్మానించారు. బుధవారం కదిరి నియోజకవర్గానికి సంబంధించిన చిన్న పత్రికల మీడియా ప్రతినిధులతో పాటు వివిధ కళాకారులు పౌర సంబంధాల అధికారి వేలాయుధంను కలిసి దృశ్యాలువా, పూలమాలతో సత్కరించారు. మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ డిపిఆర్ఓ కార్యాలయం ప్రభుత్వానికి అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తోందని తమలాంటి చిన్న పత్రికల మీడియా ప్రతినిధులను గుర్తించి తగిన అక్రిడేషన్లు కూడా మంజూరు చేయించారని కొనియాడారు. ఈయన మరిన్ని ఉత్తమ అవార్డు పొందాలని ఆశిస్తున్నామన్నారు.

## ప్రత్యేక అధికారి గ్రామాల్లో పర్యటన

**విశాలాంధ్ర-గుడిబండ:** మండలంలో మండల ప్రత్యేక అధికారి రవీంద్ర నాథ్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కరికెర, కెఎన్ పల్లి, మోరబాగల్, గుణేమోరుబాగలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ బిలాల్ బీఆర్ఓ నరసింహమూర్తి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కుళ్లాయప్ప పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడి అంత్యక్రియలు

**విశాలాంధ్ర-ఓడిసి రూరల్:** మండలంలోని చింతమానుపల్లి పంచాయతీ నాయనవారిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ కదిరి మార్కెట్ చైర్మన్, మాజీ రాష్ట్ర రైతు సంఘ నాయకులు బోయపాటి రామప్ప నాయుడు (85) అంత్యక్రియలు కన్నీటి పెట్టుకోవాలి మధ్య జరిగాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మరణించారు. బుధవారం వారి స్వగ్రామంలో ఆయన పార్థివ దేహాన్ని సందర్శించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ... రామప్ప నాయుడు చాలా మంచి వ్యక్తి అని, ప్రజలు మెచ్చిన నాయకుడని, పజలకు ఆయన చేసిన సేవలు మరువలేని అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతతోపు, చేపల చెరువు ద్వారా రూ.3.25 లక్షలు ఆదాయం

**విశాలాంధ్ర-అగళి :** స్థానిక చెరువులో చేపలు పెంపకానికి చింతతోపుకు బుధవారం వేలం వేయగా రెండింటి ద్వారా పంచాయతీకి 3.25లక్షలు ఆదాయం సమాకురింది. సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రంగనాథ్ వేలం వేశారు. ఇందులో భాగంగా చింతతోపును 75 వేలుకు హనుమంతరాయప్ప వేలం పాడి దక్కించుకొగా చెరువులో 2023 -24 సంవత్సరంలో చెపలు పెంపకానికి నరసింహరాజు 2.50500 లకు వేలం పాడి దక్కించుకొన్నారు. దీంతో రెండింటి నుంచి 3.25 లక్షలు పంచాయతీ కి ఆదాయం సమకూరినట్లు పంచాయతీ కార్యదర్శి రంగనాథ్ తెలిపారు. ఇనగాలూరు చింతతోపు వేలం మళ్లీ వాయిదా....మండలంలోని ఇనగాలూరు గ్రామం లోని చింతతోపు కు బుధవారం వేలం వేయగా రెండవ సారి కూడా వాయిదా పడింది. మొదటి సారిగా సోమవారం ఇనగాలూరు గ్రామం లో చింతతోపుకు వేలం వేయగా ప్రభుత్వం లక్ష్యం 40 వేలు వుండగా కేవలం 18,100 కు పాట పాడగా వాయిదా వేసిన విషయం తెలిసిందే రెండవ రోజు బుధవారం కూడా ఆశించిన స్థాయిలో వేలం పాడడానికి వేలం పాటదారులు ముందుకు రాకపోవడం తో మళ్లీ వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ తెలిపారు.

## పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరం..

**విశాలాంధ్ర - హిందూపురం :** స్థానిక 14వ వార్డు పరిధిలో వైస్ చైర్మన్ బాలరామి రెడ్డి ఆధ్వర్యంలో, ఇంద్రానగర్ అర్బన్ క్లినిక్ సెంటర్ వద్ద ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బుధవారం హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, తేజ నర్సింగ్ హెూమ్ ప్రముఖ గుండె వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంద్రజ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదవారికి ఎంతగానో ఉపయోగపడుతున్నదన్నారు. ప్రతి పేదవారికి మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో జగనన్న మరో అడుగు ముందుకేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేదవారికి వరంగా మారిందని తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్యాన్ని పేదల ఇంటి వద్దనే అందిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 1000 రూపాయలు పైబడిన ప్రతి జబ్బును కూడా ఆరోగ్యశ్రీలో చేర్చడమే కాకుండా ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే దినములకు ఆరోగ్య ఆసరా ద్వారా బృతిని అందజేయడం జరుగుతున్నదన్నారు. ఏఎన్ఎం కానీ, సి హెచ్ ఓ కానీ ప్రతి ఇంటిని సందర్శించి ఆ కుటుంబ ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకోవడం, జబ్బు పడిన వ్యక్తిని గుర్తించి నిర్దేశిత తేదీన ఆ సచివాలయం పరిధిలో నిర్వహించు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, రోజు వైద్యుల చేత మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. రోగి పరిస్థితిని బట్టి వారిని ఆసుపత్రికి కూడా తరలించే వసతులు కల్పించారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి ప్రతి పేదవారికి కార్పొరేట్ వైద్యాన్ని ఇంటి వద్దనే అందించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అందులో భాగంగా ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ప్రతి సచివాలయం పరిధిలో క్లినిక్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా నాయకుడైన ముఖ్యమంత్రి వైఎస్, జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చైర్ పర్సన్ ఇంద్రజ వైద్య సేవలు నిమిత్తం రోగులకు అందించే కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ కిరణ్మయి, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

## మల్బరి పంట రైతులు విలవిల..

**విశాలాంధ్ర-గుడిబండ:** మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా మల్బరి రైతులు నష్టాల పాలవుతున్నారు హిందూపురం పట్టుగుళ్ల మార్కెట్లలో మడకశిర నియోజకవర్గం నుండి అత్యధికంగా మల్బరి రైతులు వెళుతున్నాయి ముఖ్యంగా గుడిబండ మండలం నుండి పెద్ద ఎత్తున పట్టుగూళ్ళు వెళుతోంది కానీ ఇటీవల పట్టు పంటకు తెగుళ్లు సోకడం తో పట్టు పంట ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో పట్టుగూళ్ల పెంపకంపై రైతులు అంతగా ఆసక్తి చూపించలేక పోతున్నారు దీనికి తోడు నాణ్యమైన పట్టుపురుగులు దొరకకపోవడంతో స్థానికంగా పట్టు చాకి సెంటర్లు లేకపోవడంతో అధిక ధరలకు కర్ణాటక రాష్ట్రం నుండి దిగుమతి చేసుకొని కర్ణాటక రాష్ట్రం వారు చెప్పిన ధరలకే పట్టుపురుగులను కొనుగోలు చేసుకుని తీవ్రంగా నష్టపోతున్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా మల్బరీ పంట రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు అందకపోవడంతో రైతులు పట్టు పంటపై ఆశను వదులుకొనే పరిస్థితి నెలకొంది. మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 5 కోట్ల రూపాయలు ప్రోత్సాహకాలు అందాల్సి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు ప్రోత్సాహకాలు అందేవిధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

## టీడీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** మండలంలోని గోవిందవాడ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కోలాట్ల ఈశ్వర్(35) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మృతి చెందడంతో స్థానిక టీడీపీ నాయకులు పీ సోమనాథ్, ఎసీ వన్నూరుస్వామి, పెద్ద సుంకన్న, మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి అంత్యక్రియల కోసం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడు ఈశ్వర్ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేశాడని తెలుగుదేశం పార్టీ ఈశ్వర్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వేమన్న, సొంటి వన్నూరుస్వామి. చౌడు వన్నూరుస్వామి, ఐటీడీపీ అధ్యక్షులు కుమార్,, బంగి లోకేష్ పాల్గొన్నారు.

## హాజరు శాతం పూర్తి స్థాయిలో ఉండాలి

**విశాలాంధ్ర-కూడేరు:** అంగన్వాడి సెంటర్లలో పిల్లల హాజరు శాతం పూర్తి స్థాయిలో ఉండాలని విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యులు ఓ పెద్దన్న అన్నారు. బుధవారం ఉరవకొండ నియోజకవర్గంలోని శీవరామ్‌పేట, ఉదిరిపికొండ, జల్లిపల్లి, ముద్దులాపురం అంగన్వాడి సెంటర్లను ఆయన పరిశీలించారు. ఆయా సెంటర్లలో అంగన్వాడి వర్కర్లతో మాట్లాడుతూ పిల్లల హాజరు శాతం పూర్తిస్థాయిలో ఉండే విధంగా చూడాలన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టీలు, మెనూ, పాలు, గుడ్లు సక్రమంగా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

## లెప్రసీ వ్యాధిపై అవగాహన ..

**విశాలాంధ్ర-యాడికి :** మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో స్పర్శ వ్యాధిపై వైద్యులు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు అప్పయ్య, పి.రామచంద్రలు గ్రామ ప్రజలకు ఏ ప్రశ్న వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జై షబ్బీర్, విజయ లక్ష్మి, జ్యోతి, సుజాత,నాగరాజు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం...

**విశాలాంధ్ర-ఉరవకొండ:** మండలంలోని గాజులమల్లాపురం గ్రామంలో వైసీపీ నాయకుడు వన్నారెడ్డికి చెందిన గడ్డివాము బుధవారం అగ్గికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి, వైసీపీ నాయకులు చిన్న వెంకటేశు, పెద్ద వెంకటేశు, డిష్, వెంకటేశు కావలి వెంకటేష్ సంఘటన స్థలానికి చేరు కొని జరిగిన నష్టానికి సంబంధించి వివరాలను అడిగి తెలుసు కున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతును ఆర్థికంగా దెబ్బ తీయాలన్న ఉద్దేశంతో కొందరు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని, ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి దోషులను అరెస్టు చేసి శిక్షించాలని కోరారు.

## అంటు వ్యాధులపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన ర్యాలీ

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఉరవకొండ మహాత్మా, కళాశాలకు చెందిన డిగ్రీ, ఇంటర్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మండల పరిధిలోని లత్తావరం, లత్తవరం తండా గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అంటు వ్యాధుల నివారణపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. అంటు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలి అనే అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు మాస్క్ వాడడం, శానిటైజర్ వినియోగం పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, తదితర అనేక అంశాలపై గ్రామంలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ర్యాలీ నిర్వహించారు. ఏడు రోజుల పాటు ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బసవరాజు, కేకే ప్రసాద్, సీనియర్ అధ్యాపకులు సంపత్‌కుమార్, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ హనుమన్నతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సత్యనారా యణ, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

**విశాలాంధ్ర-లేపాక్షి :** లేపాక్షి దేవాలయంలో 4 తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సాంస్కృతిక డాన్స్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని లేపాక్షి టిడిపి మండల కన్వీనర్ జయప్ప తెలిపారు. బుధవారం ఉదయం లేపాక్షిలోనే ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ఆధ్వర్యంలో దేవాలయంలో పెద్దఎత్తున కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండలం నుంచి పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నాగలింగా రెడ్డి ఈడిగ చంద్రశేఖర్ రమేష్ బీసీ సెల్ నాయకుడు రవి శిక్షావలి బుల్లెట్ రవి గంగిరెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ..

**విశాలాంధ్ర-గోరంట్ల:** మండలంలోని గుమ్మయ్యగారిపల్లిలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రత్యేక శిబిరం ఏడు రోజుల కార్యక్రమాలలో భాగంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో జరిగిన పరిసరాల పరిశుభ్రత, అక్షరాస్యతపై అవగాహన సదస్సు, మొక్కలు నాటే కార్యక్రమం, ఎయిడ్స్ నివారణపై అవగాహన, ర్యాలీ, ఆరోగ్యమేమహా భాగ్యం, కోవిడ్ -19పై జాగ్రత్తలు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిం చారు, ఈ కార్యక్రమంలు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మరియు ఎన్ ఎస్ ఎస్ పీ ఓ ఆజాద్ పర్యవేక్షణలో జరిగాయి. జాతీయసేవ పథకం ముగింపు కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వీన్ బాను, ఉపద్యాయులు దామోదరారెడ్డి, కళాశాల అధ్యాపకులు జునెద్ బాషా, నందగోపాల్ మున్నగు వారు పాల్గొన్నారు.రాజీవ్ కాలనీ లో జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరమ్ ముగింపు కార్యక్రమం. ఎస్‌పివి ఏమ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం ఆధ్వర్యంలో పీవో రఘునాథరెడ్డి పెర్యవేక్షణలో రాజీవ్ కాలనీలో ఏడు రోజుల పాటు వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహించారు.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**విశాలాంధ్ర-పెనుకొండ:** స్థానిక పి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక చెరువు రోడ్ లో జరిగిన వారం రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం గురువారంతో ముగిసింది. కలాశాల ప్రిన్సిపల్ కేశవరావ్ అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, పురావస్తు, ప్రదర్శన విభాగపు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వంగాల రజిత హాజరై ప్రసంగిం చారు. విద్యార్థి యువత ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. వారం రోజులపాటు శ్రమించి ప్రాచీన కట్టడాల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అభినందనీయులన్నారు. వారం రోజుల ప్రత్యేక శిబిరంలో తెలుసుకున్న అనుభవాల్ని పంచుకున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, అధ్యాపకులు శ్రీదేవి, సాహితీసవంత్రి కన్వీనర్ హరి పాల్గొన్నారు. తదనంతరం మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ ని,ప్రిన్సిపల్ డాక్టర్ జెవిబిఎస్ కేశవరావ్ లను పురావస్తు శాఖ అధికారులు సన్మానించారు.

## ఉపాధ్యాయుని సేవలు అభినందనీయం ..

### - కన్నీళ్లు పెట్టుకున్న విద్యార్థులు

**విశాలాంధ్ర - అగళి :** ఇక తమ ఉపాధ్యాయులు రోజు మాది రిగా పాఠశాలకు రారని భావించిన విద్యార్థులు కంటతడి పెట్టుకొన్న ఘటన మండలంలోని హల్లికేరా ప్రాథమికొన్నత పాఠశాలలో బుధ వారం చోటుచేసుకొంది. ఆ పాఠశా లలో పనిచేస్తున్న ఎంటిఎస్ ఉపా ధ్యాయులు లక్ష్మయ్య బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సం దర్భంగా బుధవారం పాఠశాలలో పదవి విరమణ కార్యక్రమాన్ని చేప ట్టారు. ఎంఈఓ1 భాస్కర్ భాస్కర్ ఎంఈఓ 2 నాయుడు హాజరై సన్మానించారు ఈసందర్భంగా తమ ఉపా ధ్యాయులు లక్ష్మయ్య నేటి నుంచి పాఠశాలకు రారని తెలుసుకొన్న పిల్లలు ఉపాధ్యాయుని కౌగిలించుకొని బోరున ఏడ్చారు. పిల్లలను ఉపాధ్యా యులు లక్ష్మయ్య ఎంత ఓదార్చినా ఏడుపును ఆపుకోలేక పోయారు. ఈసందర్భంగా సర్పంచ్ ముద్దరాజు ఉపాధ్యాయుని సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థలాల కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండండి

### గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** ముదిగుబ్బ టౌన్ గుంజేపల్లి పొలాల్లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల్లో, డీకేటీ భూముల్లో కొందరు ప్రైవేటు వ్యక్తులు అధి,కార పార్టీ నాయకులతో కలిసి అక్రమ లే అవుట్లు వేసి, ప్లాట్లు అమ్ముకుంటూ మోసాలకు పాల్పడతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమా నులు విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కంటగాని నారాయణస్వామి, గణపర్తి లక్ష్మీనారాయణ, బాలభాస్కర్, జయకృష్ణ, ల్యాబ్ నారాయణస్వామి, చలపతి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.